ఆంధ్రపత్రిక చందా వివరాలు

(ఆదివారం సంచికతో సహా)	విజయవాడ ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
సంవత్సరం చందా ...	58-00	66-00
అర్ధ సంవత్సరం చందా ...	29-00	33-00
3 నెలల చందా ...	14-50	16-50
నెల చందా ...	4-88	5-60

గమనిక :— పోస్టు ముందుగా చెల్లించినవారికే పై చందారేట్లు వర్తించును.

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA

Regd. H. No. 606

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

విజయవాడ *** శనివారం 7-7-1973

సంపుటం : 60 సంచిక 95 పుటలు 4 వెల: 16 పైసలు

లక్షలు సంపాదించాలా!

ఆంధ్ర, రాయలసీమ, నైజాము జిల్లాలకు తెలుగు చిత్రాలు మరియు రాయలసీమకు హిందీ చిత్రాలు ఎ.బి.సి.డి 4 నెలల నుండి లక్షలరూపాయల విలువలో లభించును. (కేంద్రాలకూడ) జిల్లాల వారీగాకూడా లభించును.

పి. యస్. ఆర్. ఆంజనేయులు,

ఫిలింఏజంటు,

యాళ్లవారి వీధి, గాంధినగరం. విజయవాడ-3

పోన్: ఆఫీసు : 73959, రెసిడెన్సీ 72518

లోటుదారి ద్రవ్యవిధానం వల్ల ధరల పెరుగుదల: చవాన్ ఒప్పుకోలు

వ్యయం తగ్గింపుపై ప్రభుత్వం ఆలోచన

"బీహారు, గుజరాత్ పరిణామాల మూలంగా మన రాష్ట్రం గురించి ఆలోచనకు ప్రధానికి తీరిక లేదటా!"
"పోనీలెండి! మన సమస్యవాటిగురించి ఆలోచనకు అడ్డు రాలేదు!"

న్యూఢిల్లీ, జులై 6 :

ధరలను అదుపులోనికి తేవడానికి ప్రభుత్వ వ్యయాన్ని, లోటుదారి ద్రవ్య విధానాన్ని తగ్గించవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు తమ శాఖ పార్లమెంటరీ సలహా సంఘ సమావేశంలో చెప్పారు.

లోటుదారి ద్రవ్య విధానంవల్లనే ధరలు పెరిగాయనడంలో సందేహంలేదనీ, అయితే రక్షణ న్యాయం పెరిగినందున, దుర్భిక్ష సహాయ కార్యక్రమాలవల్ల లోటుదారి ద్రవ్య విధానాన్ని విరివిగా వినియోగించవలసి వచ్చిందనీ శ్రీ చవాన్ తెలిపారు.

ప్రభుత్వ వ్యయం తప్పనిసరిగా పెరగడానికి తృతీయ వేతనసంఘం నివేదిక వంటి తగిన కారణాలున్నాయనీ, తనఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నదనీ, ఈ సంఘం నివేదికపై అవసరమైన జ్యాయం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందనీ శ్రీ చవాన్ చెప్పారు.

ఉత్పత్తి పెరగనిదే వర్తమాన ఆసాధారణ పరిస్థితి మెరుగు పడదని ఆయన చెప్పారు. ఎజెండాలోని ఇతర అంశాలను ప్రక్కకు నెట్టి, వర్తమాన ఆర్థిక పరిస్థితిపై ఈ సంఘం మూడు గంటల సేపు చర్చ జరిపింది. చిక్కులను అధిగమించడానికి సభ్యులు వివిధ ప్రతిపాదనలు చేశారు. సేకరణ సఫలం కావడానికి రైతులకు లాభసాటి ధరలు ఇవ్వాలనీ కొందరు సభ్యులు సూచించారు. వేతనాలు, లాభాలు, డివిడెండ్లపై గరిష్ఠ పరిమితి విధించాలనీ, మార్కెట్‌లో హెచ్చు బుడాలను సేకరించడం చిన్న మొత్తం పొదుపు పన్నుల సర్దుబాట్లు మొదలైన వాటిద్వారా వనరులను సమీకరించాలని కొందరు సూచించారు.

గోధుమ టోకు వాణిజ్యం ప్రభుత్వం స్వాధీనం చేసికొనడాన్ని ఆర్థిక మంత్రి సమర్థిస్తూ, ఈ విధానంనుంచి వెనుకడుగు వేసేది లేదన్నారు. అయితే పరియైన పంపిణీ యంత్రాంగం లేకపోతే, ధరలను అదుపు చేయడం కష్టం కాగలదని కూడా చెప్పారు.

దేశంలో ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాలకు దిగుమతి చేసికొన్న ధాన్యాలకు ధరలలో తేడా ఉండరాదన్న వాదనను శ్రీ చవాన్ తిరస్కరించారు.

ప్రభుత్వం అవసరమైనంత మేరకు ఆహార ధాన్యాలను దిగుమతి చేసికొనగలదనీ అయితే ధాన్యాలు లభ్యం కావడం పైన, ధరల పైన ఆధారపడి ఉంటుందనీ ఆయన చెప్పారు.

ధరల పెరుగుదలను ప్రస్తావించి ఇందుకు ముఖ్య కారణం లోటుదారి ద్రవ్య విధానమనడానికి ఎలాంటి సందేహమూ లేదన్నారు. అయితే రక్షణ ఖర్చు, దుర్భిక్ష సహాయ కార్యక్రమాలపై ఖర్చు పెరగడం వల్ల విరివిగా లోటుదారి ద్రవ్య విధానాన్ని అనుసరించవలసి వచ్చిందన్నారు.

వర్షాలు సహకారంలో ప్రారంభమయ్యాయంటూ బుతు పవనాలు బాగుంటే, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి ఈ ఏడాది బాగా పెరగగలదన్నారు.

పెట్టుబడికి తగిన వాతావరణం దేశంలో లేదన్న పారిశ్రామికాభివృద్ధి శాఖ మాజీ మంత్రి శ్రీ మొయినుల్‌హక్ చౌదరి వాదనతో శ్రీ చవాన్ ఏకీభవించలేదు. 1970 లో రు. 98 కోట్లు, 1971 లో రు. 182 కోట్లు 72 లో రు. 193 కోట్లు పెట్టుబడులు పెంచడానికి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.

ఆర్థికమంత్రి ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పరిష్కరిస్తున్న విధానాన్ని శ్రీభూపేష్‌గుప్తా (సి. పి. ఐ) మన్నిస్తూ, ఈ పరిస్థితిని అదుపులోనికి తేవడానికి దర్జాలుతీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. రైతులపై దశలవారీ లేవీ విధించడం ద్వారా ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసికోవాలనీ, సేకరణ లక్ష్యాలను సాధించే బాధ్యతను జిల్లా అధికారులకు అప్పగించాలని అయన సూచించారు. ఈ వ్యాపార స్వాధీనాన్ని వ్యతిరేకించే మంత్రులను అధికారులను శిక్షించాలన్నారు.

శ్రీ బాబూభాయ్ చినాయ్ మాట్లాడుతూ అభివృద్ధి, అభివృద్ధియేతర ఖర్చులను వెంటనే తగ్గించాలనీ కోరారు. వేతనాల పెరుగుదల, డివిడెండ్లపై స్తంభన విధించాలనీ, సమ్మెలను నిషేధించాలనీ అన్నారు.

కిలో రూపాయి బియ్యం ఉద్యమం: విజయవాడలో 50 మంది అరెస్టు

విజయవాడ, జులై 6: ప్రయివేట్ దుకాణాలలోని బియ్యాన్ని బలవంతంగా స్వాధీనం చేసుకుని వాటిని ప్రజలకు కిలో ఒక రూపాయి చొప్పున విక్రయిస్తున్నందుకు పోలీసులు నేడు విజయవాడలో యూత్ ఫెడరేషన్, పట్టణ కమ్యూనిస్టు పార్టీ రిక్షా కార్మికుల సంఘానికి చెందిన 50 మంది కార్యకర్తలను అరెస్టు చేశారు.

ఈ కార్యకర్తలు పట్టణంలో సూపర్ బజార్ శాఖలు రెండు సహా 15 దుకాణాలకు వెళ్ళి బియ్యాన్ని కిలో ఒక రూపాయి చొప్పున విక్రయించారు. పోలీసులు ఆ ప్రాంతాలకు వెళ్ళి కార్యకర్తలను వ్యానులోకి ఎక్కించలేకపోయారు. అరెస్టయిన వారిలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ పి. ఆంజనేయులు శ్రీ ఎల్. గోవిందరాజులు, రిక్షా కార్మికుల సంఘం నాయకులు శ్రీ డి. సింహాచలం, శ్రీ జి. నాగేశ్వరరావు, శ్రీ జగపతిరావు, యూత్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. నాజర్ వల్లి వున్నారు.

విజయవాడలోనే పద్ధ పేతగులు భారీ చార్జీ జరిపారని శ్రీ పి. సూర్యారావు శ్రీ ఎం. సీతయ్య అనే వారు నాయకుడ్డారని యూత్ ఫెడరేషన్ వారు తెలియజేశారు.

—:o:—

విద్యుద్ఘాతంవల్ల తండ్రి, కుమార్తె మృతి

కోడికోడ్, జులై 6: విద్యుత్ తీగ తగిలి నిన్న రాత్రి ఎనిమిదేండ్ల బాలిక, ఆమె తండ్రి చనిపోయారు. ఆమె తల్లి అదృష్టవశాత్తు యీ ప్రమాదం నుంచి తప్పించుకొంది. గత ఐదు రోజులుగా పట్టణంలో భారీ వర్షం పడుతోంది.



జులై 28 న భారత్ - పాక్ చర్చలు: పాకిస్తాన్ సూచన

న్యూఢిల్లీ, జులై 6 : భారత్—బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటన ప్రాతిపదికగా భారత—పాకిస్తాన్ మధ్య చర్చలు జులై 28న ప్రారంభం కావాలని పాకిస్తాన్ సూచించింది.

పాకిస్తాన్ రక్షణ, విదేశ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ అజీజాహ్మద్ జులై 3న భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరన్ సింగ్ లేఖకు సమాధానం పంపుతూ, ఈ చర్చలు పాకిస్తాన్‌లోనే జరగాలని అన్నారు.

అయితే ఈ చర్చలు ఖచ్చితంగా ఎక్కడ జరగాలన్నది ఆయన చెప్పలేదుకాని లోగడ వ్రాసిన లేఖలో మాత్రం ఆయన కరాచీలో ఈ చర్చలు జరగాలని సూచించారు.

బంగ్లాదేశ్‌తో సంప్రదించిన అనంతరం భారత్ ఈ లేఖకు తన సమాధానం పంపుతుంది.

శ్రీ అజీజాహ్మద్ తన గతరాత్రి ఇక్కడకు అందినది. బంగ్లాదేశ్ నాయకులతో జరుపవలసిన చర్చలు తీరుపై శ్రీ పి. ఎన్. హక్సర్‌కు వివరిస్తూన్న సమయంలో ఈ లేఖ వచ్చింది.

ఢిల్లీలో ఈ చర్చలు జరగాలని భారత్ సూచించినా, పాకిస్తాన్‌లోనే ఈ చర్చలు జరగాలన్న పాక్ సూచన పరిశీలించడానికి విముఖత చూపకపోవచ్చు.

భారత్—పాకిస్తాన్ మధ్య జరగనున్న సంభాషణల గురించి భారత విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ వ్రాసిన లేఖకు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ అజీజ్ అహ్మద్ సమాధానం వ్రాశారని పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం నిన్న రాత్రి ప్రకటించింది.

జులై 6న న్యూఢిల్లీలో సమావేశానికి భారత్ చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ ఆమోదించినప్పటికీ వెళ్లడి కాలేదు. అయితే గడచిన ఆగస్టులో ఆగిపోయిన చర్చలను తిరిగి ప్రారంభించడానికి ప్రాతిపదిక ఏర్పాటయిందని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు నేడు తెలిపారు.

అధ్యక్షుడు భుట్టో అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత జులై 26న పాకిస్తాన్‌లో సమావేశం జరిగితే మంచిదని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన అన్నారు.

విదేశాంగ కార్యాలయం, పేర్కొన్న ప్రకారం పాకిస్తాన్ ఖైఖరి యిలా ఉంది:

భారత ప్రతినిధివర్గంతో మాత్రమే సమావేశం జరుగుతుంది. బంగ్లాదేశ్ ఏ విధంగాను పాల్గొనదు. 1971 యుద్ధం వల్ల ఏర్పడిన "పరిస్థితిని త్వరగా మామూలు దశకు తీసుకు రావడం" ప్రధాన లక్ష్యంగా ఉంటుంది.

ఏప్రిల్ 17న భారత్—బంగ్లాదేశ్ సంయుక్తంగా చేసిన ప్రకటన ప్రాతిపదికగా చర్చలు జరుగుతాయి. ఆ ప్రకటనలో ఉన్న ప్రకారం బంగ్లాదేశ్‌లోను పాకిస్తాన్‌లో గల సివిలియన్‌లు, యుద్ధ కైదీల త్రిముఖ మార్పిడికి పాకిస్తాన్ అభ్యంతర పెట్టదు.

సిమ్లా ఒప్పందానికి పాకిస్తాన్ తు.చ. తప్పకుండా కట్టుబడి ఉన్నది. ఆ ఒప్పందం అమలుకు మిగిలి ఉన్న అన్నింటికన్నా పెద్ద అవరోధం అయిన భారత్‌లో యుద్ధ కైదీల సమస్యను ఆ సమావేశంలో పరిష్కరించాలి. రాజకీయ లక్ష్యాల సాధనకు యుద్ధ కైదీలను ఉపయోగించుకోవడానికి కిప్పుడు భారత ప్రయత్నించడంలేదని ఏప్రిల్‌లో జరిగిన సంయుక్త ప్రకటనను బట్టి పాకిస్తాన్ అర్థం చేసుకున్నది.

యుద్ధ వేరుస్థుల విచారణ గురించి ప్రస్తావిస్తూ, అదేజరిగితే అది సంబంధాలు ఎన్నటికీ కుదురుపడని పరిస్థితికి దారి తీయడమే అవుతుందని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి పేర్కొన్నారు.

యుద్ధ కైదీల విచారణకు, బెంగాలీలు కాని శరణార్థులు పాకిస్తాన్ స్వీకరణకు పట్టుబడ్డడం వల్ల భారత్—బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటన నిజాయితీతో కూడినది కాదని తాము భావిస్తున్నామని అధ్యక్షుడు భుట్టో నిన్నరాత్రి ఇస్లామాబాద్‌లో అమెరికన్ విలేకరుల బృందంతో చెప్పారు.

తాము ఈ నెలాఖరుకు అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత భారత్‌తో చర్చలు జరుగుతాయని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ గుర్తింపు సూత్రాన్ని పాకిస్తాన్ ఆమోదించిందని, కాని ఈ విషయంపై జాతీయ శాసనసభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడానికి ప్రభుత్వానికి అధికారం ఉన్నదని సుప్రీంకోర్టు తెలిపితేనే శాసన సభలో ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తుందని ఆయన వివరించారు.

అయితే డాకాలో యుద్ధ కైదీల విచారణ జరిగితే దానివల్ల సమస్య గురించి జటిలమవుతుందని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించేముందు పాక్ యుద్ధకైదీ అందరూ యుద్ధ నేరాల విచారణకు కాకుండా పాకిస్తాన్ తిరిగిరావాలన్నదే ప్రధానమైన తమ కోర్కె అనిఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లో సత్సంబంధాలు పాకిస్తాన్‌కు ప్రయోజనకరమని తాము విశ్వసిస్తున్నామని అయితే కొందరు పాకిస్తానీలో ముఖ్యంగా విద్యార్థులలో బంగ్లాకు వ్యతిరేకంగా తీవ్ర భావాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

యుద్ధ కైదీల విడుదల తర్వాతే బంగ్లాదేశ్ గుర్తింపు: భుట్టో వైఖరి

రావల్పిండి, జులై 6: పాకిస్తాని యుద్ధ ఖయిదీలందరు విడుదలయ్యే వరకు తమ ప్రభుత్వం బంగ్లాదేశ్‌ను గుర్తించబోదని అధ్యక్షుడు జుల్ఫికర్ అలీభుట్టో ప్రకటించారు.

లాహోర్ సమావేశం జరుపుతున్న పాకిస్తాన్ సుప్రీం కోర్టుకు వ్రాసిన లేఖలో శ్రీ భుట్టో పై ప్రకటన చేశారు.

బంగ్లాదేశ్ గుర్తింపు సమస్య పై జాతీయ అసెంబ్లీలో వోటింగ్ జరపడం సక్రమమేనా అన్న విషయంపై తీర్పు చెప్పాలని సుప్రీం కోర్టును ఈ లేఖ కోరింది.

డాకాలో గాని, పాకిస్తాన్ వెలుపల మరో ప్రాంతంలోగాని యుద్ధ ఖయిదీలపై విచారణ జరిగితే బంగ్లాదేశ్‌ను గుర్తించడం జరగబోదని కూడా భుట్టో స్పష్టం చేశారు అటువంటి ప్రయత్నం ఉపఖండంలో శాంతి, రాజీ సాధన కృషికి తీవ్ర విఘాతం అరగగలదని ఆయన అన్నారు.

సుప్రీంకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చే పక్షంలో, అవసరమనుకున్నప్పుడు బంగ్లాదేశ్‌ను గుర్తించే హక్కు ప్రభుత్వానికి ఏర్పడుతుందని, అది పాకిస్తాన్ శ్రేయస్సు దృష్ట్యా అవసరమని భుట్టో తన లేఖలో పేర్కొన్నారు.

యుద్ధ ఖయిదీలను, నిర్బంధంలో గల పౌరులను విడుదల చేసి, వెంటనే పంపితేనే గాని బంగ్లాదేశ్‌ను లాంఛనంగా గుర్తించడం జరగదని ప్రభుత్వం స్పష్టంగా అభిప్రాయపడిందని ఆయన అన్నారు.

రాజ్యాంగంలో బంగ్లాదేశ్‌ను గురించి తూర్పు పాకిస్తాన్ అన్న పేరుతో ప్రస్తావనున్న కారణంగా సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని భుట్టో కోరారు.

అయితే భుట్టో తన రెండు వారాల విదేశీ పర్యటన సందర్భంలో పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ బంగ్లాదేశ్‌ను గుర్తించడం తనకు ఇష్టం లేని కారణంగా, జాప్యం చేసేందుకు ఈ న్యాయసంబంధమైన సమస్యను సాకుగా తీసుకుంటున్నారని ఇక్కడ దవుత్తి పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ భుట్టో జులై 12 న విదేశీ యాత్రకు బయలుదేరి వెడుతున్నారు. జులై 26 న గాని స్వదేశానికి తిరిగి రారు.

ఫుడ్ కార్పొరేషన్‌లో సమ్మెల నిషేధం

న్యూఢిల్లీ, జులై 6 : ఫుడ్ కార్పొరేషన్ ఉద్యోగులు ఆరు మాసాల వరకు సమ్మె చేయరాదని రక్షణ నిబంధనల క్రింద భారత ప్రభుత్వం నిషేధించింది. ఈ ఉత్తర్వు వెంటనే అమలులోకి వచ్చింది.

కేంద్ర ఉపాధి, పునరావాస మంత్రిత్వశాఖ వారు నేడొక ప్రకటన జారీచేశారు. ఫుడ్ కార్పొరేషన్‌లో సమ్మె జరిగితే దేశరక్షణకు, సమాజ జీవితానికి అవసరమైన ధాన్యాల సరఫరాకు దెబ్బతగులుతుందని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుతం నెలకొనివున్న ఆహార పరిస్థితి దృష్ట్యాను, ఆహార ధాన్యాల వ్యాపారాన్ని స్వాధీనపరుచుకొనాలన్న నిర్ణయం తీసుకున్న దృష్ట్యాను, ధాన్య సేకరణ, సరఫరాల కార్యక్రమానికి సమ్మెలవల్ల ఎలాంటి ఆటంకం కలుగకూడనికి వీలులేదని ఈ ప్రకటనలో స్పష్టంచేశారు.

తెలంగాణా నాయకులు చౌకారావు, సిద్ధారెడ్డి ఢిల్లీ పయనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 6: మాజీ మంత్రులు శ్రీ జువ్వాది చొక్కారావు, శ్రీ శీలం సిద్ధారెడ్డి ఇవాళ ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్లారు. కాంగ్రెస్ అధిష్టాన వర్గాన్ని వీరు కలుసుకొని ఆంధ్ర ప్రదేశ్ సమస్యను గురించి తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. కేంద్రమంత్రి పుండలి రాజకీయ వ్యవహారాల సలహా సంఘం రేపు ఢిల్లీలో సమావేశమై ఆంధ్ర సమస్యను గూర్చి పరిశీలిస్తుందని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తోంది.

కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి నిన్న మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మాజీ మంత్రి శ్రీ జలగంవెంగళరావు ప్రభృతులను కలుసుకొని రాష్ట్ర సమస్య పరిష్కార పథకాన్ని గూర్చి రాష్ట్రంలోనిపరిస్థితులను గూర్చి మాట్లాడారు. శ్రీ నరసింహారావు ఇవాళ మద్రాసు వెళ్లారు. రెండు రోజుల్లో తిరిగి వస్తారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కొద్ది రోజులక్రితం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధినిఢిల్లీలో కలుసుకొని ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కార విషయంలో తమ అభిప్రాయాలు తెలియజేశారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి జులై 12 వ తేదీన హైదరాబాద్ వచ్చి అయిదు రోజులు వుంటారు.

జనరల్‌గరల పరిస్థితిని గురించి నరసింహారావు పార్లమెంటుకు చెందిన ఎనిమిదుగురు కాసన సభ్యులు తమను సంప్రతించినదే ఏమీ చేయరాదని ప్రకటన ఇచ్చిన వారు ఇవాళ సాయంత్రం మళ్లీ సమావేశమై కేంద్రానికి సమర్పించడానికి ఒక ముసాయిదా తయారు చేస్తారని తెలుస్తోంది. శ్రీ టి. గోవిందసింగ్, శ్రీ ఎల్. నారాయణ ఆధ్వర్యంలో ఈ వర్గం పని చేస్తోంది.

వైద్యులు గ్రామీణ ప్రజలకు సేవ చేయాలి: ప్రధాని ఉద్బోధ

బొంబాయి, జులై 6 : వైద్యవృత్తిలో వున్నవారు గ్రామాలకు వెళ్ళి అక్కడ రోగ పీడితులై వున్న లక్షలాది ప్రజలకు వైద్య సేవ చేయడం సముచితమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధించారు.

మధ్య బొంబాయిలో రు. 4 కోట్ల ఖర్చులో నిర్మించిన జాన్‌లాక్ ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేస్తూ ఆమె పై విధంగా చెప్పారు.

గ్రామప్రాంతాలలోని ప్రజలకు అసలు చికిత్సలేదానికంటే నామమాత్రపు చికిత్స అనేది చాలా మెరుగనిఅన్నారు. వైద్యులు గ్రామాలకు తరలివెళ్ళడానికి వారు సుముఖంగా లేకపోవడానికి గల కారణాలు తమకు తెలుసునని, అయినా గ్రామీణ ప్రజలకు వైద్య సదుపాయం కలిగించడమనేది పెద్ద సమస్యలని, అందుచేత ఈ విషయంలో ఒక అంగీకృత పరిష్కారం కుదురుతుందని తాను ఆశిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు.

ఈ ప్రారంభోత్సవ సభకు మహారాష్ట్ర గవర్నర్ శ్రీ ఆలీయావర్‌జంగ్ అధ్యక్షతవహించారు. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, శ్రీ జయప్రకాశ్‌నారాయణ్, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ ప్రభృతులు హాజరైనారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఈ సభకు వెళ్ళడానికి ముందు లక్ష్మీనారాయణ దేవాలయానికి వెళ్ళి భక్తిశ్రద్ధలతో పూజించారు.

బొంబాయిలో మరొకచోట ఏర్పాటు చేసిన ఒక సభలో శ్రీమతి గాంధి మాట్లాడుతూ ప్రజలలో పౌర నీతిదృక్పథం పెంపొందాలని, నగరాలు పట్టణాలు పరిశుభ్రంగా వుండడానికి తోడ్పడాలని ఉద్బోధించారు.

ముఖ్యంగా ఈ విషయంలో ప్రజాప్రతినిధుల బాధ్యత ఎక్కువగా ఉన్నదని ఆమె అన్నారు.

చోరీ చేసినందుకు వారంరోజుల జైలుశిక్ష

విజయవాడ, జులై 6 : 200 రూపాయల విలువయిన చేతిగడియారాన్ని అపహరించినందుకు లర్ గురు మూర్తి, ఎ. వెంకటేశ్వరరావు అనే వారికి విజయవాడ మొదట తరగతి జెంచి మేజిస్ట్రేటు నిన్న వారం రోజుల జైలు శిక్షను విధించారు.

డిటెక్టివ్ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ షేక్‌అహ్మద్‌సహబూబ్ ఈ కేసును దర్యాప్తు చేశారు.

గుజరాత్ తిరుగుబాటు నాయకుని ప్రకటన

నాయకుని శాసన సభ్యులే ఎన్నుకొనాలి

అహ్మదాబాద్, జులై 6 : గుజరాత్ శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకత్వ సమస్యను గుజరాత్‌లో కాంగ్రెసు శాసనసభ్యులే పరిష్కరించుకొనాలి గానిఢిల్లీలో కాదనితిరుగుబాటుదారుల ప్రతినిధి డా. ఆమూదేశాయ్ విలేకరులతో ప్రకటించారు.

గుజరాత్ శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకత్వ సమస్య పరిష్కారానికై పార్టీ అధిష్టాన వర్గం జోక్యానికై మాజీ ఆర్థిక మంత్రి శ్రీ కాంతిలాల్‌ఘియా, వ్యవసాయ మంత్రి శ్రీ రతుభాయ్ అదాని, మాజీముఖ్యమంత్రి శ్రీ జీవరాజ్ మెహతాలు ఢిల్లీలో ప్రయత్నాలు జరుపుతున్నట్లు వచ్చిన వార్తలను ఆయన ప్రస్తావించి శాసనసభ కాంగ్రెస్ పార్టీనాయకునిఎన్నికవిషయంలో ప్రధాని శాసన సభ్యులకు స్వేచ్ఛ ఇచ్చిన తరువాత గుజరాత్ ప్రతిష్ఠను తాకట్టు పెట్టటానికి ఎవరికి హక్కు లేదని అన్నారు.

సభాపతి మినహా, శాసన సభలో గల 138 మంది కాంగ్రెసు శాసన సభ్యులే నాయకుడిని ఎన్నుకొనాలన్న తిరుగుబాటుదారుల విధానంలో మార్పులేదని స్పష్టం చేశారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానంచెబుతూ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పంత్రజిల్‌యాదవ్ తమ వ్యక్తిగత హోదాలో నాయకత్వం విషయంలో అభిప్రాయ సేకరణ జరుపుతున్నారని అన్నారు.

అధిష్ఠాన వర్గంతో చర్చలకై తిరుగుబాటుదారులతో బాటు శ్రీ పటేల్‌తో బాటు తాను ఢిల్లీ ఎందుకు వెళ్లకూడదో అయిన మిరిస్తూ తమకు రమ్మనమని అధిష్ఠాన వర్గం పిలవలేదనీ లేకపోతే తాము వెళ్లిఉండేవారమనీ ఆయన చెప్పారు.

ఇది ఇలా ఉండగా కాంగ్రెసుపార్టీ అధికార వర్గం ప్రతినిధి ప్రసంగిస్తూ నాయకత్వపు ఎన్నికకైనా సరే, లేదా, అభిప్రాయ సేకరణకైనా సరే తమ వర్గం సిద్ధంగా ఉన్నదని అన్నారు. ఎన్నిక న్యాయమైన పద్ధతిలో జరగాలని మాత్రమే తాము కోరుతున్నామని ఆయన అన్నారు.

ఎం. ఎల్. ఏ. ల అపహరణ

అధికార వర్గానికి చెందిన కాంగ్రెసుశాసన సభ్యులు తిరుగుబాటు వర్గం ఎత్తుకు పోయినట్టారని ఆయన అంటూ 25 మంది శాసన సభ్యులను బందోబస్తుతో కారులో మధ్యప్రదేశ్‌లోని మండవఫుడ్‌కు తీసుకు వెళ్లారని, నిన్నవారినిబరోడా జిల్లాలో చోటా దేవూర్‌లో అట్టిపెట్టారనీ అధికార వర్గం ప్రతినిధి అన్నారు.

—:o:—

'మంత్రివర్గంలో ఒంటరిగా చేరను' పాండే ప్రకటన

పాట్నా, జులై 6: శ్రీ అబ్దుల్‌గఫూర్ నాయకత్వంలోని కొత్త కాంగ్రెస్ మంత్రి వర్గాన్ని సమర్థించవలసినదిగా తమ అనుచరులకు సోషలిస్టు ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే సలహా ఇచ్చారు.

శ్రీ గఫూర్‌తో గంటసేపు చర్చ జరిపిన తరువాత జరిగిన తమ అనుచరుల సమావేశంలో శ్రీ పాండే మాట్లాడుతూ, మంత్రివర్గంలో తాము ఒంటరిగా చేరేది లేదని చెప్పారు. మంత్రివర్గ నిర్మాణం పై చర్చించడానికి తాము త్వరలోనే ఢిల్లీ వెళ్లగలమన్నారు.

బంగ్లా నాయకులతో ఢాకాలో హక్సర్ చర్చ

ఢాకా, జులై 6 : నేటి మధ్యాహ్నం న్యూఢిల్లీ నుండి ఇక్కడకు వచ్చిన, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రత్యేకదూత శ్రీ పి. ఎన్. హక్సర్ బంగ్లాదేశ్ నాయకులతో తన తొలివిడత చర్చలు ప్రారంభించారు.

త్వరలో జరుగనున్న భారత—పాకిస్తాన్ చర్చల సందర్భంలో భారత—బంగ్లాదేశ్‌లు అవలంబించవలసిన సంయుక్త వ్యూహాన్ని రూపొందించే విషయమై వీరు చర్చలు జరుపు తున్నారు.

అంతకుముందు శ్రీ హక్సర్ విమానాశ్రయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ భారత—పాకిస్తాన్ మధ్య చర్చలు జరిగే ముందు భారత్—బంగ్లాదేశ్‌ల మధ్య చర్చలు జరుగడం ముఖ్యమన్నారు.

తాను ఢాకాలో వుండే 3 రోజులలోను బంగ్లాదేశ్ నాయకులతో ఉపఖండం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని గురించి వివరంగా చర్చించ గలమని ఆయనఅన్నారు.

బంగ్లాదేశ్ నాయకుల నుంచి పూర్తి ఆమోదం, అంగీకారం రూపొందిన తర్వాత పాకిస్తాన్‌తో భారత సంప్రతింపుల విషయమై తుది నిర్ణయం తీసుకొనబడుతుందనీ ఆయన అన్నారు.

—:o:—

రాష్ట్రవిభజన: ప్రధానికి తెన్నేటి, సత్యనారాయణ రెడ్డిల తంతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6 : ఆంధ్ర—తెలంగాణా రాష్ట్రాల పేర్లపై ప్రకటన చేయవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి, జై ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులలో ఒకరైన శ్రీ తెన్నేటి విశ్వనాథం, జై తెలంగాణా ప్రదేశ్ అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి ఇవాళ ఒక తంతివార్తను పంపించారు.

రేపు రాజకీయ వ్యవహారాల సంఘానికి ఈ విషయాన్ని కేంద్రమంత్రివర్గం నిర్ణయిస్తుందనే వాదాన్ని పురస్కరించుకొని, వారు ఇద్దరూ ఈ తంతిని పంపించారు. ఉభయ ప్రాంతాలలోని ప్రజలు అత్యధికంగా పేర్కొనుచున్నట్టుగా సమైక్య రాష్ట్రాన్ని సరిధిలో సరిపడ్డ రాజకీయాలు అమాయకమైన కారాన్ని వృథా చేయడం కంటే విభజన చేయడం మంచిదని వారు సూచించారు.

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య కొత్త వాణిజ్య ఒప్పందం

ఢాకా, జులై 6: భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య కొత్త వాణిజ్య ఒప్పందం కుదిరింది.

మూడేళ్లపాటు అమలులో వుండే ఈ ఒప్పందం మీద భారత వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ బంగ్లాదేశ్ వాణిజ్య మంత్రి శ్రీ ఎ. సౌద్. ఎమ్. కమరుజ్జమాన్‌లు నిన్న సంతకాలు చేశారు. మూడు రోజుల చర

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. ఆషాఢ శుద్ధ అష్టమి:
1973 వ సం. జులై 7 శనివారం
శని శుద్ధ అష్టమి: రా. 2.17, పున్న: వ 5.14, వర్జ్యం: రా. 1.47 మొదలు 3 29 వరకు.

1973 వ సం. జులై 8 ఆదివారం
ఆది: శుద్ధ నవమి: రా. 3.32, చిత్త: సా 6.54, వర్జ్యం: రా. 1.01 మొదలు 2 46 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒకుళేశుని యొనరించిన
నజవర యుత్సవము ఈన వునంభంధనగు దా
నాళులకు నని పేయుకునికి
నదాయుణము వరము ధర్మప్రదములకెల్లన్
(ప్రబోధారథము)

శ్రీ ప్రమాదినామ సం: ఆషాఢ శుద్ధ అష్టమి: శనివారం

తమిళనాడు కమ్యూనిస్టు పార్టీలో చీలిక

1967 ఎన్నికలకి ముందు కమ్యూనిస్టుపార్టీవారు ద్రావిడ మున్నేట్ర కజగమ్‌ని 'నియో ఫాసిస్టు' పార్టీగా వర్ణించారు; తరువాత ఆ పార్టీనే వామపక్షపుపార్టీగా స్వాగతించారు. అన్నాద్రావిడమున్నేట్ర కజగమ్ ఏర్పడిన తరువాత కమ్యూనిస్టులు ఈ పార్టీ వలువు మొగ్గు చూపించటం మొదలు పెట్టారు. డిండిగల్ లోక్‌సభ ఉప ఎన్నికలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కూడా ఆ.ద్రా.ము.క.నే బలపరిచింది. ఈ పరిస్థితులలో తమిళనాడుకి చెందిన శాసనసభ్యులు శ్రీయుతులు మనాలి కందస్వామి, కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది.

ఎ కె సుబ్బయ్య కమ్యూనిస్టు పార్టీనుంచి రాజీనామా చెయ్యటం గమనించ తగిన విషయం. (శ్రీ కంగస్వామి పార్టీ వ్యవస్థాపకులలో ఒకరు కనుక వారి రాజీనామా మరింత గమనించతగినది.)

వీరు ఇద్దరు, మరొక శాసన సభ్యుడు శ్రీ కె. సుప్పు తమ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్న ఆరోపణకి ఇ తకిముందే గురిఅయ్యారు. వీరు ద్రా.ము.క. విధానాలని బహిరంగంగా సమర్థించినందుకు పార్టీ కార్యదర్శి శ్రీ ఎం కళ్యాణసుందరం తమ అభ్యంతరం తెలిపారు. శ్రీ కరుణానిధి ప్రభుత్వం హరిజనులకి ఇళ్ల స్థలాలు ఇవ్వటం, భూ సంస్కరణలు తీసుకురావటం మొదలయిన పనులు చేసినప్పుడు దానిని సమర్థించవచ్చునని; కార్మికులకి వ్యతిరేకంగా ఉండే పనులు చేసినప్పుడు ఖండించాలనీ శ్రీ కంద స్వామి ప్రకటించారు. మానవ సమాజం ఒకవిధంగా మారి తీరుతుందని నమ్మేవారి: ఇటువంటి వాదనలు అంత నమ్మతగినవిగా కనిపించకపోవచ్చు; కాని, తమిళనాడు రాజకీయాలని పరిశీలించే వారికి ఆ రాష్ట్రానికి చెందిన కొందరుకమ్యూనిస్టులు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి, తమిళనాడులో అధికారంలోఉన్న ద్రా.ము.క.కి పడనప్పుడు తమ రాష్ట్రానికి ఏది మంచిదో తమకి తామే నిర్ణయించుకొనటానికి నిశ్చయించుకున్నారనిపిస్తుంది మతాభిమానం వంటి పార్టీ అభిమానం కమ్యూనిస్టులలో చీలికలని నివారించలేక పోతోంది. అంతర్జాతీయంగా వచ్చిన ఇటువంటి చీలికలకి దేశాభిమానాలే ముఖ్యమయిన కారణాలనటంలో సందేహంలేదు. ఒక దేశంలో ఒక ప్రాంతంవారికి అన్యాయం జరుగుతుందనిపించినప్పుడు కమ్యూనిస్టులలో కూడా ప్రాంతీయాభిమానం తలఎత్తుతూ ఉంటుంది. శ్రీ కంద స్వామిమొదలయినవారి తిరుగుబాటే దానికి నిదర్శనం. ఆంధ్ర ప్రాంతం వారిలో ఇటువంటి ధోరణి కనిపించకపోవటం ఈ సందర్భంలో బాగా గమనించ తగినది.

హెల్సింకీ సభ

విజయానికి రష్యా, ఆస్ట్రియా కృషి

వియన్నా, జులై 6 : యూరోపులో శాంతి, సహవాసస్థాయి సహకార శకారంభానికి హెల్సింకీలో ప్రస్తుతం జరుగుతున్న అఖిల యూరోపు మహాసభను విజయవంతం చేయడానికి తాము కృత నిశ్చయంతో ఉన్నట్లు సోవియెట్ ప్రధాని అలెక్సికోసిగిన్, ఆస్ట్రియా ఛాన్సెలర్ బ్రూనో క్రీస్కీ నిన్న స్పష్టం చేశారు.

ఆస్ట్రియాను శ్రీ కోసిగిన్ నాలుగు రోజులపాటు సందర్శించిన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో పై విషయం స్పష్టం చేయబడింది. హెల్సింకీలో రూపొందించిన సూత్రాలు ప్రాతిపదికగా శాంతి, భద్రతల పటిష్టత జరుగుతుందని ప్రకటనపేర్కొన్నది.

సుఖదేవ్ మృతి

రాయ్‌పూరు, జులై 6: సర్దార్ భగత్ సింగ్ సహచరుడు శ్రీ సుఖదేవ్‌రాజ్ నిన్న బిలాయ్ నగరంలో అస్వస్థతతో చనిపోయారు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు.

1930 ప్రాంతంలో సర్దార్ భగత్‌సింగ్ తోపాటు ఆయన విప్లవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తలున్నారు.

హైదరాబాదు, విజయవాడలనుంచి శ్రీ శైలంకు బస్సులు : దేవస్థానం ఆలోచన

కర్నూలు, జులై 6: శ్రీశైల శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం యాత్రీకుల సౌకర్యార్థం హైదరాబాదు—విజయవాడ, బెంగుళూరులనుంచి శ్రీ శైలంకు ఒక్కొక్క బస్సును నడపదలిచిందని, అందువల్ల ఆర్.టి.సి. ప్రస్తుత పథకాలను ఇందుకనుగుణంగా ప్రభుత్వం పునరించాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్‌కి రాష్ట్ర దేవస్థానం ట్రస్టీ బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. సి. శివారెడ్డి నేడు శ్రీశైలంలో విజ్ఞప్తి పత్రాలు అందజేశారు.

మైసూరులోని చిత్రదుర్గ వరకు బస్సులను నడపడానికి దేవస్థానంకు పర్మిట్లు ఉన్నాయనీ, కాని మైసూరు రాష్ట్రం రూపొందించిన ఆర్.టి.సి. పథకం కింద యీ బస్సులను మైసూరులో నడిపే వీలు లేక గుంతకల్లులోనే నిలిపి వేయవలసి వస్తున్నదనీ, ఆయితే ఆంధ్ర—మైసూరుల మధ్య జరిగిన అంతర్రాష్ట్ర ఒప్పందం ప్రకారం మైసూరు తన పథకాన్ని సవరించవలసి ఉన్నదనీ, అందుచేత యీ విధమైన మార్పులు జరిగేటట్లు చూడవలసిందని గవర్నర్‌ను కోరారు. మైసూరు నుంచి దాదాపు 100 మంది యాత్రికులు ప్రతి రోజూ శ్రీశైలం వస్తారు.

శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతాన్ని, ఆలయ ప్రాంతాన్ని కలుపుతూ రోడ్ వేయు నాని వంతెనను గాని నిర్మించవలసినదని కూడా ఆయన సూచించారు. (స్వ.వి)

రాజధానిలో సావిత్రి చలనచిత్రోత్సవం ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6: ప్రముఖ నటి సావిత్రి చలన చిత్రోత్సవం స్థానిక సెవెన్ స్టార్స్ సిండికేట్ ఆధ్వర్యాన నేడు ఉదయం సికింద్రాబాద్‌లోని పారడైజ్ థియేటర్‌లో ప్రారంభమయింది. సెవెన్ స్టార్స్ సిండికేట్ 14 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీమతి సావిత్రి చలన చిత్రోత్సవాన్ని ఏర్పాటు చేశారు. సుప్రసిద్ధ అభినేత్రి శ్రీమతి లలితాదేవి ఉద్ఘాటనతో ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ వి. ఎల్. నార్సు అధ్యక్షత వహించారు. సిండికేట్ గౌరవ అధ్యక్షుడు మాజీ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి స్వాగతం చెప్పారు.

శ్రీమతి అంజలీదేవి మాట్లాడుతూ శ్రీమతి సావిత్రి తన తర్వాత సినీ రంగంలో ప్రవేశించి నటనా నైపుణ్యంతో విశేష ప్రజాదరణ పొందిన మేటి నటి అని ప్రకటించారు.

శ్రీ నార్సు మాట్లాడుతూ చలనచిత్ర రంగంలో శ్రీమతి సావిత్రి, శ్రీమతి అంజలి గార్లకు ప్రముఖ స్థానం వుందని, భవిష్యత్తులో కూడా వారు ఇతోధికంగా కళాసేవ చేస్తుందని ఆశాభావం వ్యక్తపరచారు.

శ్రీ ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు.

సెవెన్‌స్టార్స్ సిండికేట్ అధ్యక్షుడు శ్రీ శాండిల్య మాట్లాడుతూ, 14 ఏండ్లుగా తమ సంస్థ చేసిన కృషిని వివరించారు. అంతర్ కళాశాల సాంస్కృతికోత్సవాలు నిర్వహించి, యువకులు, విద్యార్థులలో కళాభిరుచి పెంపొందించడానికి తమ సంస్థ కృషి చేస్తున్నదని అన్నారు.

శ్రీమతి సావిత్రి నటించిన 15 చిత్రాలను ఈ ఉత్సవంలో ప్రదర్శించడానికి ఎంపిక చేసినట్లు తెలుగు సినీ రంగంలో 25 ఏండ్లుగా కలిగిన పరిణామాలకు ఈ చిత్రోత్సవం దర్పణం కాగలదని శ్రీ శాండిల్య వివరించారు. అనంతరం శ్రీమతి సావిత్రి నటించిన తొలి చిత్రం 'సంసారం' ప్రదర్శించబడింది.

భూస్వాములకు వ్యతిరేకంగా తెలంగాణా రైతు కూలీలు సాగించిన పోరాటం పరిత్రాత్మకమయినదని శ్రీ బసవపున్నయ్య తన ప్రసంగంలో వివరించారు.

శ్రీమతి ఎం. స్వరాజ్యం, శ్రీ ఏ. అనంతశ్రీ పి. లక్ష్మీదాస్ ఈ సభలో ప్రసంగించారు.

---:o:---

ఆర్.టి.సి. బస్సు జీప్ ఢీ: 5 గురికి గాయాలు

నర్సారావుపేట, జులై 6 : మొన్న ఉదయం 7 గంటలకు చిలకలూరి పేటనుండి నర్సారావుపేట వచ్చు ఆర్. టి. సి. బస్సు ట్రైలేటు జీపు కావూరువద్ద ఢీకొన్నదిగన జీపు పూర్తిగా తుక్కు అ యినది. జీపులో చిలకలూరిపేట పాగాకు కంపెనీలో పనిచేయు కూలీ స్త్రీలు అయిదుగురు వున్నారు. డ్రైవరుకు అయిదుగురు స్త్రీలకు బలమైన గాయములు లగిలినవి. ఒకస్త్రీకి చేయి విరిగి ప్రమాదమున్నా వున్నదని గుంటూరు పంపివారు. ఇంకొక ఇద్దరు స్త్రీలకు డ్రైవరుకు పరిస్థితి ఆందోళన కరంగాయున్నది. పోలీసువారు ఆర్. టి. సి. అధికారులు దర్యాప్తు చేయుచున్నారు. బస్సులో గల ప్రయాణికులకు ఎట్టి గాయములు తగులలేదు.

---:---

200 పాక్ స్త్రీల, పిల్లల తరలింపుకై నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 6 : పాకిస్తాన్ యుద్ధ ఖైదీల్ని నిర్బంధంలో ఉంచబడిన సివిలియన్‌ల కుటుంబాలకు చెందిన 200 మంది స్త్రీలను, పిల్లలను మానవతా దృష్టితో స్వదేశానికి పంపివేయాలని భారత, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు సమిష్టిగా నిర్ణయించుకున్నాయి.

పాకిస్తానుకు యిబ్బంది లేని వక్కంలో వీరిని జులై 20వ తేదీన అట్టారి—వాఘా చెక్ పోస్టుగా స్వదేశానికి తరలించే ఏర్పాట్లు జరుగుతాయని అధికార రీత్యా తెలియవచ్చింది.

న్యూఢిల్లీలోని స్విస్ రాయబారి కార్యాలయము ద్వారా ఈ నిర్ణయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది.

---:o:---

రష్యాలో జగ్జీవన్‌రామ్ పర్యటన

న్యూఢిల్లీ, జులై 6 : సోవియట్ యూనియన్ రక్షణ శాఖమంత్రి ఆహ్వానంపై 11 రోజులపాటు రష్యాలో పర్యటించే నిమిత్తం రక్షణ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఈనెల 7వ తేదీ ఢిల్లీనుంచి బయలుదేరుతున్నారు. ఆయన వెంట రక్షణమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ గోవిందనారాయణ్, సంయుక్త కార్యదర్శి శ్రీ బి. ఎల్. జైన్, రక్షణ మంత్రిత్వశాఖ వైజ్ఞానిక సలహాదారుడు డాక్టర్ బి. డి. నాగచౌదురి కూడ వెళతారు. రష్యాలో రక్షణ మంత్రి మార్షల్ క్రోల్కోవ్‌తోను, ఇతర సోవియట్ నాయకులతోను శ్రీ జగ్‌జీవన్‌రామ్ చర్చలు జరుపుతారు.

న్యూఢిల్లీ, జులై 6: డాక్ – ఎన్– సిలాస్ (టాంజానియా)లో జరిగిన అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలో భారత దేశానికి ప్రథమ బహుమతి లభించింది. ఈ ప్రదర్శనలో రుమేనియాకు ద్వితీయ బహుమతి, జాంబియాకు తృతీయ బహుమతి లభించాయి.

తెలంగాణా పోరాట సంస్మరణ సభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6 : ఎన్నో త్యాగం పూరితంగా విశాలాంధ్ర రాష్ట్రం ఆవతరించిందని, ఆటువంటి తెలుగు ప్రజల ప్రయోజనాలతో కాంగ్రెసు నాయకులు ఆటలాడుతున్నారని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ ఎం. బసవపున్నయ్య నిశితంగా విమర్శించారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో తెలంగాణా పోరాట సంస్మరణ సభలో శ్రీ బసవ పున్నయ్య మాట్లాడుతూ సాయంత్రం ప్రసంగిస్తూ తెలంగాణా పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన, రైతులు, స్వపక్షపాతు కూలీలకు ఈ ప్రభుత్వ హయాములో నిట్టి స్థానం లేకుండా పోయిందన్నారు.

ఈ సభకు హైదరాబాద్ మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కె. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

భూస్వాములకు వ్యతిరేకంగా తెలంగాణా రైతు కూలీలు సాగించిన పోరాటం పరిత్రాత్మకమయినదని శ్రీ బసవపున్నయ్య తన ప్రసంగంలో వివరించారు.

శ్రీమతి ఎం. స్వరాజ్యం, శ్రీ ఏ. అనంతశ్రీ పి. లక్ష్మీదాస్ ఈ సభలో ప్రసంగించారు.

కర్నూలులో స్వయంవృత్తి పథకాలకు అనుమతి సర్టిఫికెట్‌లు

కర్నూలు, జులై 6 : స్వయం వృత్తి పథకాలకు ప్రాథమికంగా ఆంధ్రప్రదేశ్‌కు అరు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని గవర్నరు సలహాదారు శ్రీ సౌ.సి సరీన్ చెప్పారు. ప్రస్తుతం చేసిన మంజూరు పూర్తి అయి అది కార్యరూపంలోకి వచ్చిన తరువాత ఎక్కువ నిధుల కోసం కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వము కోరవచ్చునన్నారు.

రాష్ట్రంలో స్వయంవృత్తి పథకాలలో కర్నూలు జిల్లా ద్వితీయ స్థానం వహిస్తున్నదన్నారు. జంబులదిన్నెలు ప్రథమస్థానం వహిస్తున్నాయి.

విద్యావంతులయిన నిరుద్యోగులకు వృత్తులకు సంబంధించిన మంజూరు సర్టిఫికెట్లను ఆయన ఖుక్కుడ అందజేశారు. మహిళా సంక్షేమ పథకం కింద మహిళలకు పరికరాలు అందజేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎస్. రావు స్వాగతం చెప్పారు. ప్రభుత్వోద్యోగులపై ఆధారపడకుండా విద్యావంతులయిన నిరుద్యోగులు వృత్తులు చూచుకోవాలని శ్రీ సరీన్ అన్నారు. జాతీయం చేసిన బ్యాంకులు పథకాలకు ఆర్థిక సహాయం చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం రాష్ట్రములో అనావృష్టి పరిస్థితి ఉన్న వ్యవసాయోత్పత్తి పెరిగిందని అన్నారు. జాతీయ ఆదాయానికి, ఉత్పత్తికి విద్యావంతులయిన నిరుద్యోగులు ఏమి చేయలేదన్నారు. ప్రస్తుతం వృత్తి పథకాలకు సర్టిఫికెట్లు పొందుతున్న వారు ఆదర్శప్రాయులుగా రూపొంది యితర నిరుద్యోగులకు పథకాలు చేపట్టడంలో ఉత్సాహాన్ని కల్పించాలన్నారు.

పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జయచంద్రుడు ప్రసంగించారు.

---:o:---

నక్సలైట్ నాయకులు తేజేశ్వరరావు ప్రభృతుల విడుదల: హైకోర్టుతీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6 : నక్సలైట్ నాయకులు హాదరి తేజేశ్వరరావు, కె. సిన్నారావు, కె. గణపతి గార్లకు యావజ్జీవిత కైదు, తదితర శిక్షలు విధిస్తూ విశాఖపట్నం సెషన్స్‌జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నిన్న తీర్పు ఇచ్చింది.

ఎస్.అప్పస్వామి, జి. జోగులు, ఎం. నాయుడు, ఎ. భూలోకం గార్లకు ఏడు ఏండ్లు కైదులు, తదితర శిక్షలను విధిస్తూ సెషన్స్ జడ్జి ఇచ్చిన తీర్పును కూడా హైకోర్టు రద్దుచేసింది.

అక్కుపల్లి హత్యకేసులో మోపబడిన అభియోగాలన్నింటి ఈ ఏడుగురిని హైకోర్టు వారు నిర్దోషులుగా నిర్ణయించి వారిని విడుదల చేయాలని ఆదేశించారు.

హాదరి తేజేశ్వరరావు ప్రభృతులు దాఖలు చేసిన రిట్ దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ ఎ. డి. వి. రెడ్డి, న్యాయ మూర్తి శ్రీ రామచంద్రరాజు గార్లతో కూడిన డివిజన్ బెంచివారు విచారణ చేశారు.

1969 జూన్ 20వ తేదీన పెక్కులి తాలాకా అక్కుపల్లి గ్రామంలో దోపిడీ చేయడానికి ప్రజలను బెదిరించారని, మారోనినాదాలు చేస్తూ మారణాయుధాలతో దాడి చేసి కె. బచ్చయ్యదొరను అను వ్యక్తిని హత్య చేసినట్లు ప్రాసిక్యూషన్ తమ అభియోగంలో పేర్కొన్నారు.

సుమారు 20 మందిపై నేరారోపణ జరుగగా, సెషన్స్‌జడ్జి ఏడుగురిని దోషులుగా నిర్ణయించి శిక్షలు విధించారు.

నిందితులు ఈ దాడిలో పాల్గొని దోపిడీ నేరాధనే ఆరోపణ బుజువు కాలేదనిహైకోర్టు న్యాయమూర్తులు తమ తీర్పులో వివరించారు.

---:---

అమెరికా సహాయం చేసే పద్ధతి: సిహనౌక్ విమర్శ

లండన్, జులై 6 : అమెరికా ఆర్థిక సహాయం, సైనిక సహాయం చేస్తున్న పద్ధతి అవమానకరంగా ఉంటుందని కంబోడియా మాజీ అధినేత ప్రిన్స్ సిహనౌక్ అన్నారు.

ప్రస్తుతం ఆయన అనధికార హోదాలో రుమేనియాలో పర్యటన జరుపుతున్నారు. బుకారెస్ట్‌లో ఒక విలేకరితో ఆయన ప్రసంగిస్తూ, తాము అమెరికా సహాయాన్ని తిరస్కరించకుండా ఉండిఉంటే తమపై 1970లో సైనికతిరుగుబాటు జరిగిఉండేదికాదనిఅన్నారు. 1968లో తాము అమెరికా సహాయాన్ని తిరస్కరించటం పెద్ద తప్పిదమని ఆయన అంటూ, ఆ వెంటనే యింకొకసారి అయినా తాము అమెరికా సహాయాన్ని తిరస్కరించ గలమని సిహనౌక్ అన్నారు.

---:o:---

ఆకివీడు డాక్టరుకు తప్పిన కారు ప్రమాదం

ఆకివీడు, జులై 6 : పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో నెలకొనివారిచే నిర్వహించబడుతున్న స్టార్ ఆస్ హాస్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంటు డాక్టరు జాపకి సొంతకారులో ఆకివీడునుండి కాకినాడ వెడుతుండగా కలపర్రు సమీపంలో రోడ్డు పక్క తూముకుకారు ఢీకొని ప్రక్క వేసి ఉన్న కాల్వలోపడిపోయింది. అదృష్టవశాత్తు డాక్టర్ జాపకి చిన్న గాయాలతో అపాయంనుండి తప్పించుకొన్నారు. ఆటితోవున్నవారో డాక్టరు శ్రీమతి సుశీలకూడా ప్రమాదంనుండి తప్పించుకొన్నారు.

దివిఫలం

7-7-1973 శనివారం
శక సం 1895 ఆషాఢమాసం 16

మేషం:— ఈ దినం మీ కార్యక్రమాలు ఆటంకాలు కలిగిస్తాయి. ఏ వ్యవహారంలో యితరులు మీపై ఆధారపడడం తగదు. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం:— మీకు మనస్సందు భాధించగల వ్యవహారాన్లో అభివృద్ధిని సాధించగలరు సాహసములో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. శ్రేష్ఠకేహిణీనక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మిథునం:— మీ కార్యక్రమాలలో ఆటంకంకంటే అడ్డుపడే అధికంగా ఉంటుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి పునర్వసూ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం:— వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. విలాస ఎక్కువుల కొంటారు. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది పుష్యమీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

సింహం:— దాచలేసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళాకారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రముఖజనం గల సంభాషణలు జరుపగలరు. మఘా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది

కన్య:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా వుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. అందుమిత్రులను కల్సుకొంటారు. హస్తా నక్షత్ర జాతకులకు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

